# భారత సర్వోన్నత న్యాయస్థానం

23 సెప్టెంబర్, 1953న

## సర్దార్ ఇంద్ర సింగ్ అండ్ సన్స్ లిమిటెడ్

## వర్సెస్

## కమిషనర్ఆఫ్ ఇన్ కమ్ టాక్స్, వెస్ట్ బెంగాల్.

## (పతంజలి శాస్త్రి సి. జె., ఎస్. ఆర్. దాస్, వివియన్ బోస్, గులాం హసన్ మరియు భగవతి న్యాయమూర్తులు)

*ఆదాయపు పన్ను, చట్టం (XI / 1922), సెక్షన్10-ఆదాయం--వాటాలు మరియుపూచి పత్రాల విక్రయం -- కంపెనీ పెట్టుబడి దారులుగా మరియు ప్రోత్సాహ పరిచే వారుగా వ్యాపారాన్ని కొనసాగిస్తోంది –పూచి పత్రాల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం-అంచన వేయదగినదా -పరీక్షలు.*

ప్రశ్న ఏమంటే,మిగులు అనేది వాటాల విక్రయం మరియు పూచి పత్రాల అమ్మకం వల్ల ఏర్పడతుందా, వాటిని ఆదాయం లేదా పెరిగిన మూలధనం విలువ పెట్టుబడుల ద్వారా ఆధారపడి మారినదా,అమ్మకం ద్వారా ఏర్పడిన మిగులును తీసుకువెళ్లడంతో అనుసంధానించబడి ఉన్నాయి.మదింపుదారుని వ్యాపారం న్యాయంగాను,మిగులు అనేది వ్యాపారం యొక్క ఆదాయం మరియు లాభం.

మిగులు అనేది,వ్యాపారం లోని పూచి పత్రాల కొనడం, అమ్మడం అనే చర్యల ద్వారా మాత్రమే ఏర్పడాలి అనే అవసరం *లేదు.* సాధారణ చర్యల ద్వారా కొనసాగించే వ్యాపారం పై ప్రభావం చూపుతుంది,లేక మరో మాటలో, పూచి పత్రాలపరిజ్ఞ అనేది వ్యాపారంను అంచనా వేయడానికి వాడే సాధారణ చర్య.

*పంజాబ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్* వర్సెస్ *ఆదాయపు పన్ను కమిషనర్,లాహోర్* (67 ఐ. ఎ 464) అనుసరించింది.

కంపెనీ యొక్క లక్ష్యాలలో ఒకటి, వ్యాపారంలో పెట్టుబడిదారులుగా కొనడం, సంపాదించడం, మరియు సరుకు నిల్వలను అమ్మడం, వాటాలు,వ్యాపారంకు సంబందించిన ఇతర విషయాలను చేపట్టడం,కంపెనీ ఇతర కంపెనీలలో పెద్ద ఎత్తున వాటాలని కలిగి ఉన్నది.తనదెగ్గర ఉన్న వాటాలను విక్రయించి, కొత్త వాటాలను కొనుగోలు చెయ్యడం మరియు ఇతర కంపెనీల వ్యాపారం యొక్క ఆర్థిక, మరియు ప్రోత్సహించే పనులలో నిమగ్నమై ఉంది.

నిర్వచించారు, కంపెనీ, పెట్టుబడుల అమ్మకం,కొత్తగా పెట్టుబడులు పెట్టడం, నేరుగా సంబంధం కలిగి,జరిగే వ్యాపార, మరియు కంపెనీ వ్యాపారంలో వాటాలు, పూచి పత్రాల అమ్మడం వల్ల కలిగే లాభాలకు ఆదాయపు పన్ను వేయబడుతుంది.

**సివిల్ అప్పీల్ అధికార పరిధి:** సివిల్ అప్పీల్ నం. 40/1952.

కలకత్తాలోని హైకోర్ట్ ఆఫ్ జ్యుడికేచర్ (హారీస్ సి. జె.మరియు సిన్హా జె.) 1950 మే 15 నాటి తీర్పు మరియు ఉత్తర్వులు నుండి అప్పీలు (హరీస్ సి. జె.మరియుసిన్హా జె.) దాని ప్రత్యేక అధికార పరిధిలో నం. 7లో 1949 యొక్క ఆదాయపు పన్ను సూచన.

అప్పీలుదారు కోసం *ఎన్. సి.చటర్జి* (*ఆర్. పి ఖోస్లా*, అతనితో).

*సి. కె.దాఫ్తరీ, సొలిసిటర్ జనరల్ ఫర్ ఇండియా* (*జి. ఎన్.జోషి*, అతనితో పాటు) ఆదాయపు పన్ను కమిషనర్ వారి కోసం.

1953 సెప్టెంబర్ 23. కోర్టు తీర్పును వెలువరించిన వారు

పతంజలి శాస్త్రి సి.జె. -- ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రిబ్యునల్ భారతీయ ఆదాయపు పన్ను చట్టం, 1922 సెక్షన్ 66 కింద సూచించిన ప్రశ్నకు సమాధానమిస్తూ కలకత్తాలోని హైకోర్టు ఆఫ్ జ్యుడికేచర్ ఇచ్చిన తీర్పు నుండి వచ్చిన అప్పీలు.

అప్పీలుదారు ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, 1935లో భారతీయ కంపెనీల చట్టం ను అనుసరించి ప్రారంభించినబడినది.

దీని లక్ష్యం, వేరే వాటితో, సంఘం యొక్క తాకీదు ఏర్పాటు చేయబడినది

బ్యాంకర్లు,పెట్టుబడిదారులు,ప్రోత్సాహకులు,ఫైనాన్షియర్లు,రాయితీదారులు,కాంట్రాక్టర్లు,వ్యాపారులు,కార్యనిర్వాహకులు,మేనేజింగ్ఏజెంట్లు,సెక్రటరీలు మరియు కోశాధికారులు సాధారణంగా నిర్వహించే లేదా చేపట్టే ఏదైనా వ్యాపారం, లావాదేవీ, నిర్వహించడం లేదా పనిని కొనసాగించడం మరియు చేపట్టడం.

కొనుగోలు చేయడానికి లేదా పొందేందుకు, మరియు విక్రయించడానికి.........సరుకు,వాటా ........ వ్యాపారమును పట్టించుకోవడం, ఒప్పందం చేసుకోవడం.

కంపెనీ వ్యాపారానికి డబ్బులు పెట్టుబడులుగా పెట్టడం, తక్షణం అవసరం లేని పూచి పత్రాల పై మరియు ఎప్పటికప్పుడు నిర్ణయించబడే పద్ధతిలో పెట్టుబడి పెట్టడం మరియు దానితో వ్యవహరించడం

కంపెనీ ఇతర విలీనం కాబడిన కంపెనీలలో పెద్ద సంఖ్యలో వాటాలు కలిగి ఉంది మరియు దాని ఆస్తులలో కొన్నింటిని గ్రహించి, ఇతర కంపెనీలలో పెద్ద మొత్తంలో వాటాలను కొనుగోలు చేస్తోంది. 1938-39 అంచనా సంవత్సరానికి కంపెనీ రిటర్న్ లో మునుపటి సంవత్సరంలో వాటాలు మరియు పూచి పత్రాలు అమ్మకాల ఫలితంగా 3,22,221 మరియు దాని లాభాల గణనలో వ్యాపార నష్టంగా చూపింది..అయితే 1939-40, 1940- 41మరియు 1941-42 సంవత్సరాల మదింపులో, సంబంధిత ఖాతా సంవత్సరాల్లో ఇదే విధమైన అమ్మకాల ఫలితంగా వచ్చిన మిగులు పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం కాదని కంపెనీ పేర్కొంది.అటువంటి మిగులు కేవలం పెట్టుబడుల మార్పువలనమూలధనంపై వచ్చిన లాభం.ఆదాయపు పన్ను అధికారులు ఈ వాదనను తిరస్కరించారు,మరియు ఆ సంవత్సరాల్లో ప్రతి మిగులుపై కంపెనీ వాటాలలో వ్యవహారం చేయడం వల్ల వచ్చే లాభాలు మరియు లాభాలపై పన్ను విధించారు.

అప్పీల్పై , ఇన్కమ్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ మధింపు ఉత్తర్వులను ధృవీకరించింది,కానీ కొన్నింటిపై విభిన్న కారణాలపై,కంపెనీ వ్యాపారం ప్రారంభించిన నాటి నుండి ఇటువంటి లావాదేవీల యొక్క వివరణాత్మక విశ్లేషణ తర్వాత, ట్రిబ్యునల్ ఈ క్రింది నిర్ణయానికి వచ్చింది:

"పై వివరాల నుండి కంపెనీ ఇతర కంపెనీల వ్యాపారానికి ఆర్థిక సహాయం మరియు ప్రోత్సాహాన్ని అందిస్తూన్నట్టు స్పష్టంగా తెలుస్తుంది.ఈ కారణం చేత ఇది కాలానుగుణంగా దాని ఆస్తులను ఎప్పటకప్పుడు మార్చవలసి ఉంటుంది.కంపెనీ కలిగి ఉన్న చాలా వాటాలు ఊహాజనిత పాత్రను కలిగి ఉన్నాయి.ఈపెట్టుబడులను ఉంచడానికి మరియు అనేక కంపెనీలకు (నిర్వహించబడిన లేదా ఇతరత్రా) ఆర్థిక సహాయం అందించడానికి అప్పీలుదారుకంపెనీ, రుణాలను పొందడం మరియు ఓవర్డ్రాఫ్ట్లు .కాబట్టి, అప్పీలుదారు కంపెనీ తన సాధారణ వ్యాపారంలో వాటాలను పొందిందని మరియు అవిదాని వాణిజ్యంలో సరుకు నిల్వగా మారాయని స్పష్టంగా ఉంది.ఈ వాటాలు అమ్మకంపై వచ్చే లాభం, తప్పనిసరిగా పెట్టుబడి విక్రయం వల్ల ఉత్పన్నమయ్యేది కాదు.ఏదైనా మిగులునిధుల పెట్టుబడిని విక్రయించడంకాబట్టి, పెట్టుబడుల విక్రయం మరియు తాజా పెట్టుబడులు పెట్టడం అనేది కంపెనీ వ్యాపారంతో ఆర్థిక సహాయకులుగా ముడిపడి ఉంటుందని స్పష్టమవుతుంది, ఎందుకంటే ఆర్థిక వనరులు అవసరమైనప్పుడు పెట్టుబడి పెట్టడం మరియు దాని ఆస్తులను గ్రహించడం సాధారణ వ్యాపారంలో భాగం ...... కంపెనీ వాస్తవానికి ఆర్థిక వనరుల వ్యాపారాన్ని కొనసాగించిందని చూపించడానికి అనేక ఆధారాలు ఉన్నాయి, ఇది సంఘం యొక్క తఖీదు, క్లాజ్ 3 (1)లో పేర్కొన్న అంశాలలో ఒకటి. మేము సూచించినది సంబంధిత లెక్కలు గణించే సంవత్సరాల్లో కంపెనీ యొక్క ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన సాక్ష్యం,పెట్టుబడిపై లాభాలను పొందడం అనేది కంపెనీ వ్యాపార ఆర్థిక లావాదేవీలు కొనసాగించడాన్ని నేరుగా సూచించబడుతుందని స్పష్టంగా నిర్ధారిస్తుంది."

ఈ దృక్కోణంలో,ట్రిబ్యునల్ వాటాల లావాదేవీల వ్యాపారం నుండి కంపెనీ లాభాలు మరియు ఆదాయంపై పన్ను విధించదగినది కాదా అని నిర్ణయించడం అనవసరమని భావించింది.

కంపెనీ దరఖాస్తుపై ట్రిబ్యునల్ తన నిర్ణయం కోసం హైకోర్టుకు ఈ క్రింది ప్రశ్నను సూచించింది:

కేసు యొక్క వాస్తవ పరిస్థితులను పరిశీలించి, వాటాలు మరియు పూచీ పత్రాల అమ్మకాలపై కంపెనీ గ్రహించిన మిగులు,పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయమా?

ఈ ప్రశ్నకు న్యాయస్థానం సానుకూలంగా సమాధానం ఇచ్చింది., అయితే ఈ కోర్టుకు అప్పీల్ చేయడానికి కంపెనీకి అనుమతి ఇచ్చింది.

అటువంటి అన్ని సందర్భాలలో వర్తించే సూత్రం బాగా స్థిరపడింది, మరియు మిగులును ఉత్పత్తి చేసే అమ్మకాలు మదింపుదారు యొక్క వ్యాపారాన్ని కొనసాగించడంతో అనుసంధానించబడి ఉన్నాయా అనేది ఎల్లప్పుడూ ప్రశ్న,మిగులు అటువంటి వ్యాపారం యొక్క లాభాలు అని చెప్పవచ్చు. పూచిపత్రాలను కొనుగోలు చేయడం మరియు విక్రయించడం వంటి వ్యాపారాన్ని కొనసాగించడం ద్వారా పూచిపత్రంతో వ్యవహరించే విధానం వల్ల మిగులు ఏర్పడి ఉండవలసిన అవసరం లేదు. వ్యాపారాన్ని కొనసాగించే సాధారణ స్థితిలో ఈ పద్ధతి సరిపోతుంది లేదా పంజాబ్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వర్సెస్ఇన్కమ్ టాక్స్ కమీషనర్, లాహోర్ (1) లో ప్రీవీకౌన్సిల్ ఉపయోగించిన పదాలలో ఇటువంటి విక్రయాలు జరిగితే సరిపోతుంది. మధింపుదారు వ్యాపారాన్ని కొనసాగించడంలో పూచిపత్రాల రియలైజేషన్ ఒక సాధారణ దశ. బ్యాంకింగ్ వ్యాపారం యొక్క మూల్యాంకనం నుండి ఆకేసు ఉద్భవించినప్పటికీ,మిగులు అనేది మూలధానంపై జరిపిన లావాదేవీల ఫలితమా లేక వ్యాపారం లోని లాభమా అని నిర్ణయించడానికి పరీక్ష సాధారణపరీక్షఅనువర్తనం. ప్రశ్న ప్రాథమికంగా వాస్తవం మరియు రేఖకు ఇరువైపులా అనేక కేసులు ఉన్నాయి, కానీ అదే సూత్రాన్ని వివరిస్తాయి. కంపెనీ వ్యాపారం యొక్క స్వభావం మరియు గమనానికి సంబంధించి కనుగొనబడిన వాస్తవాలపై, ప్రస్తుత కేసు రేఖ యొక్క ఆదాయం వైపుకు వస్తుందనడంలో సందేహం లేదు.

అప్పిలేట్ ట్రిబ్యునల్ వారు చేసిన నిర్ధారణకు రావడానికి పుష్కలమైన అంశాలు ఉన్నాయని హైకోర్టుతో అంగీకరిస్తూ, మేము అప్పీలు ను ఖర్చులతో కొట్టివేస్తున్నాము.

అప్పీల్ కొట్టివేయబడింది.

– – –